


# కరపత్రం

SINCE 2014

గురువారం అక్టోబర్ 31 2024 | సంపుటి :0 | సంచిక : 23 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

## కులగణనలో తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా మార్చాలి: సీఎం రేవంత్

కులగణనలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న సీఎం.. ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు.కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు. నవంబర్ 31లోగా ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్ గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును కేంద్రానికి పంపుతామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు.



కులగణనలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## గిరిజన విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన సీఎం రేవంత్‌రెడ్డి

**మెడిసిన్‌లో సీటు సాధించినప్పటికీ ఫీజు కట్టే ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థినికి సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచారు.**



మెడిసిన్‌లో సీటు సాధించినప్పటికీ ఫీజు కట్టే ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థినికి సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. చదువుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. కుమురంభీం జిల్లా జైనూరు మండలం జెండాగూడ గ్రామానికి చెందిన సాయిశ్రద్ధ నీట్‌లో ర్యాంకు సాధించి ఎంబీబీఎస్‌లో సీటు పొందారు. అయితే ఫీజు కట్టే ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్నారని సీఎం దృష్టికి రావడంతో.. ఆమెను పిలిపించి ఆర్థిక సాయం చేశారు. డాక్టర్ కావాలన్న సాయిశ్రద్ధ కల నెరవేర్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. సీఎంకు సాయిశ్రద్ధ, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..
## డీఏ పెంపు ఉత్తర్వులు జారీ



2 లో

## పాదయాత్రకు సిద్ధం..
### రేవంత్‌రెడ్డి సెక్యూరిటీ లేకుండా రావాలి : హరీశ్‌రావు

**మూసీ సుందరీకరణకు తాము అనుకూలమేనని.. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకమని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు.**



మూసీ సుందరీకరణకు తాము అనుకూలమేనని.. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకమని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మూసీ పేరిట కమీషన్లు, పేదల ఇళ్లను కూల్చడం వంటి వాటిని వ్యతిరేకిస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీ రాజమౌళి సినిమాను తలపిస్తోందంటూ ఎద్దేవా చేశారు. మూసీ బాధితులకు మల్లన్న సాగర్‌కు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు."మూసీ బాధితులకు గచ్చిబౌలి భూముల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దాం. సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా పాదయాత్రకు రావాలి. మమ్మల్ని డీల్ చేయడం కాదు.. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవాలి. పక్కనున్న వాళ్లే ఆయన్ను దించేయకుండా జాగ్రత్త పడాలి. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా.. 6 మంత్రి పదవులు నింపుకోలేదు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే భారాసకు 100 సీట్లు రావడం ఖాయం" అని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

## హామీల అమలు జాప్యంపై శ్వేతపత్రం విడుదల చేయండి: కూనంనేని సాంబశివరావు



కరీంనగర్: తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని ప్రచారం చేయడానికి భారాస, భాజపా రహస్య ఎజెండాతో పనిచేస్తున్నాయంటూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. కరీంనగర్‌లో సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో ఎందుకు నెరవేర్చలేక పోతున్నారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మూసీ పునరుద్ధరణ కోసం విదేశాల్లో అధ్యయనం చేయడానికి వెళ్లే ముందు.. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసముంటున్న వారి పరిస్థితిని తెలుసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. నిధుల చెల్లింపులో జాప్యానికి గల కారణాలేంటో స్పష్టం చేయకపోతే గందరగోళం నెలకొనే అవకాశం ఉందన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నిధులు
### ఎక్కడికి పోతున్నాయి?: ఎంపీ రఘునందన్‌రావు

**హైదరాబాద్: గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు.**



గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1200 కోట్ల నిధులు విడుదల చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. మిగిలిన రూ.1000 కోట్ల నిధులను రేవంత్‌రెడ్డి సర్కారు ఇతర కార్యకలాపాలకు దారి మళ్లించిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందన్న రఘునందన్.. పల్లె ప్రగతికి నిధులు వెచ్చించడం లేదని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులు సొంతంగా శానిటైజేషన్ కోసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు.

## తెలంగాణలోని వసతిగృహాల్లో డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపు

తెలంగాణలోని సంక్షేమ వసతి గృహాల్లో రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచింది. అన్ని రకాల గురుకులాలు, పలు శాఖలకు చెందిన అనుబంధ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 3 నుంచి 7వ తరగతి వరకు రూ.950గా ఉన్న డైట్ ఛార్జీలను రూ.1,330కి పెంచారు. 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1100 నుంచి రూ.1,540కి పెంచారు. ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.1,500 నుంచి రూ.2,100కి పెంచారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,65,700 మంది హాస్టల్ విద్యార్థులు ఉన్నారు. 3 నుంచి 7వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.55గా ఉన్న కాస్మోటిక్ ఛార్జీలను రూ.175కి పెంచారు. 8 నుంచి 10వ తరగతి వరకు రూ.75 నుంచి రూ.275కి పెంచారు.



## భారాస నేతలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు: మంత్రి కోమటిరెడ్డి

తెలంగాణలో కులగణన ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. భారాస నేతలు ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన కులాలకు చెందిన వారిపై భారాసకు ప్రేమలేదన్నారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బలహీనవర్గాలకు చెందిన వ్యక్తినే కాంగ్రెస్ పార్టీ నియమించిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూ.. అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించని కార్యక్రమాలనూ చేపడుతున్నామన్న విషయాన్ని ప్రతిపక్ష నేతలు గుర్తించాలని హితవు పలికారు.



కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 31 2024

## నా పంచాయితీ అనిల్ కుమార్‌తో కాదు.. రేవంత్ రెడ్డితోనే: కౌశిక్ రెడ్డి



హైదరాబాద్: తన పంచాయితీ అనిల్ కుమార్‌తో కాదు.. సీఎం రేవంత్ రెడ్డితోనే అని భారాస ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు టెస్ట్‌కు రావాలని నేను సవాల్ చేశా. కాంగ్రెస్ నేతలు మాకు చెప్పకుండా ఆసుపత్రికి వెళ్లి.. మమ్మల్ని రమ్మంటే ఎలా? డ్రగ్స్ కేసులో నన్ను ఇరికించాలని రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేశారు. కేటీఆర్‌పై కూడా ఇలాగే ప్రయత్నించి విఫలమయ్యారు. రేవంత్‌రెడ్డి తన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో డ్రగ్స్ టెస్టుకు రావాలి. కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు” అని కౌశిక్ రెడ్డి విమర్శించారు. జన్వాడ ఫాంహౌస్ ఘటనపై కాంగ్రెస్, భారాస మధ్య ఆరోపణలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో భారాస సవాల్‌ను కాంగ్రెస్ నేతలు స్వీకరించారు. బుధవారం ఉదయం హైదర్‌గూడలోని అపోలో ఆస్పత్రికి ఆ పార్టీ ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు పలువురు నేతలు వెళ్లారు. అక్కడ రక్తనమూనాలు ఇచ్చారు. సవాల్ చేసిన భారాస నేతలు కూడా వచ్చి శాంపిల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## లద్దాఖ్‌లో భారత్, చైనా బలగాల ఉపసంహరణ పూర్తి..!



దిల్లీ: తూర్పు లద్దాఖ్‌లోని దెప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో భారత్, చైనా బలగాల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయినట్లు సైనిక వర్గాలు తాజాగా వెల్లడించాయి. స్థానిక కమాండర్ల స్థాయిలో చర్చలు కొనసాగుతాయని..ఇరువర్గాలు గురువారం మిఠాయిలు పంచుకోనున్నట్లు తెలిపాయి.ఎల్ఏసీ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ.. ఇటీవల భారత్, చైనాల మధ్య గస్తీ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే లద్దాఖ్‌లోని దెప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో భారత్, చైనా బలగాల ఉపసంహరణ పూర్తయింది.ఇటీవల భారత్, చైనా మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా కీలక ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైనికులు తమ మౌలిక సదుపాయాలను, ఇతర సామగ్రిని వెనక్కి తీసుకున్నట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఇరు దేశాల మధ్య కుదిరిన గస్తీ ఒప్పందం ప్రకారం.. అక్టోబర్ 29 లోగా బలగాలను ఉపసంహరించుకోవాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపాయి. దీంతో 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు.

## అభిమాని హత్య కేసు.. నటుడు దర్శన్‌కు మధ్యంతర బెయిల్

బెంగళూరు: అభిమాని హత్య కేసులో అరెస్టయి జైలుకెళ్లిన కన్నడ నటుడు దర్శన్ కు కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు మధ్యంతర బెయిర్ మంజూరైంది. వైద్య చికిత్స కోసం ఆరు వారాల పాటు బెయిల్ మంజూరు చేస్తూ కర్ణాటక హైకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.అనారోగ్య కారణాల రీత్యా తనకు బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ దర్శన్ తొలుత సెషన్స్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వెన్నునొప్పి, మూత్రపిండాల సంబంధిత అనారోగ్యం, కాళ్ల నరాల్లో రక్త ప్రసరణ లేక ఇబ్బంది పడుతున్నాడని, సర్జరీ చేసుకునేందుకు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌ను సెషన్స్ కోర్టు తిరస్కరించడంతో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆరు వారాల పాటు మధ్యంతర బెయిల్ కల్పించింది.కర్ణాటకలో దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసు ఇటీవల సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అతడిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్రగౌడ సహా 15 మందిని అరెస్టు చేశారు. నిందితులు రేణుకాస్వామిని అత్యంత పాశవికంగా కొట్టినట్లు తేలింది. అతడికి కరెంట్ షాకులు కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదిక పేర్కొంది. పరప్పన అగ్రహార కేంద్ర కారాగారంలో విచారణ ఖైదీగా ఉన్న దర్శన్‌ను.. బెంగళూరు న్యాయస్థానం ఆదేశాలమేరకు ఇటీవల బళ్లారి జైలుకు తరలించారు.

# ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయండి.. బీసీ రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు ఆదేశం



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు అప్పగించింది. దీనిని సవాల్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బీసీ కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు.
“ప్రభుత్వ జీవో ప్రకారం ఒకటి రెండు నెలల పాటు రాష్ట్రంలో బీసీ కమిషన్ అధ్యయనం చేసి నివేదిక అందిస్తుంది. గతంలో మహారాష్ట్రలో ఇలాగే బీసీ కమిషన్ చేసిన అధ్యయనాన్ని అక్కడి హైకోర్టు కొట్టివేసింది. ఇక్కడ నివేదిక సమర్పించిన తర్వాత అదేవిధంగా జరిగితే సమయం వృథా అవుతుంది. అందువల్ల ఇప్పుడే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలి” అని పిటిషనర్ తరపున మాజీ అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ కోర్టును కోరారు. పిటిషనర్ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

## దేవుడిలా భావిస్తే.. ఎగతాళి చేస్తారా..?: శరద్‌పవార్‌పై అజిత్ వ్యాఖ్యలు



ముంబయి: మహారాష్ట్రలో కీలక నేతలైన శరద్ పవార్, అజిత్ పవార్ పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. ఎన్‌సీపీ(ఎస్పీ) అధినేత శరద్‌పవార్ చేసిన విమర్శలపై తాజాగా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ విచారం వ్యక్తం చేశారు. ఆయన వ్యంగ్యంగా స్పందించడం బాధించిందని అన్నారు.“నేను శరద్‌పవార్ ను దేవుడిలా భావిస్తున్నాను. కానీ ఆయన మాత్రం కర్చీఫ్‌తో కళ్లు తుడుచుకుంటూ నా ప్రసంగాన్ని వెక్కిరించారు. ఎవరో చిన్న నేతలు అలా చేస్తేఏమోకానీ.. ఆయనలాంటి అనుభవజ్ఞుడు నన్ను అలా ఎగతాళి చేయడం చాలామందికి నచ్చలేదు. ఓ కార్యక్రమంలో అమ్మపేరు చెప్పగానే నేను ఉద్వేగానికి గురయ్యాను. కన్నీరొచ్చింది. అది సహజం. కొన్నిసార్లు అలా జరుగుతుంది. రాజ్ ఠాక్రే మాత్రమే ఇలా అనుకరిస్తారని నేను అనుకునేవాడిని. కానీ శరద్ పవార్ కూడా అలాగే వ్యవహరించారు” అంటూ అజిత్ వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో ఉద్వేగానికి గురైన అజిత్ పవార్ కర్చీఫ్ తీసుకొని ముఖం తుడుచుకున్నారు. దానిని శరద్ పవార్ కూడా రిపీట్ చేసి, అజిత్‌పై విమర్శలు గుప్పించారు.
అలాగే తన సోదరుల సహకారంతోనే పూర్తి స్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టగలిగానని..వారి పిల్లల పట్ల ఎప్పుడూ వివక్ష చూపలేదని శరద్ పవార్ అన్నారు. పార్టీలో ఉన్న పలువురు నేతలకు ఉన్నత పదవులు ఇచ్చినా..తన కుమార్తె సుప్రియా సూలేకు ఒక్క పదవి కూడా అప్పగించలేదని పేర్కొన్నారు. తాను స్థాపించిన ఎన్‌సీపీ గుర్తును తనకు కాకుండా చేసి కోర్టుకు లాగారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలుపొంది నాలుగు సార్లు డిప్యూటీ సీఎంగా పనిచేసినా అజిత్ పవార్‌కు పదవిపై కాంక్ష తగ్గలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపముఖ్యమంత్రి పదవిని దక్కించుకోవడానికి ఆయన ఇతరులతో చేయి కలపడాన్ని ప్రశ్నించారు. నాలుగు సార్లు పదవిలో ఉండి..ఒక్కసారి పదవి లేకపోతే దానికోసం కుటుంబాన్ని చీల్చుతారా..?అని తీవ్రంగా మండిపడ్డారు.

# ‘మహాయుతి’ పనైపోయింది: మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్



ముంబయి: మహారాష్ట్రలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రమేశ్ చెన్నితాల కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఇక ‘మహాయుతి’ కూటమి పనైపోయిందని జోస్యం చెప్పారు. మహావికాస్ అఘాడీలోని అన్ని పార్టీలకు కాంగ్రెస్ సమాన గౌరవం ఇచ్చిందని..అందుకే అందులో ఎలాంటి అలకలు, కొట్లాటలు లేవని ఆయన అన్నారు. తిరుగుబాటుదారులందరూ నామినేషన్లు ఉపసంహరించుకునేలా చూడాలని తమ పార్టీ నాయకుడు నసీం ఖాన్‌ను సమాజ్‌వాదీ పార్టీతో మాట్లాడాల్సిందిగా కోరామని, నవంబర్ 4 నాటికి (రెబెల్స్ నామినేషన్ల) సమస్య పరిష్కారమవుతుందని తాము ఆశిస్తున్నామని తెలిపారు. అయితే ‘మహాయుతి’లో శివసేన, ఎన్సీపీలకు దక్కాల్సిన సీట్లను కూడా భాజపా లాగేసుకుందని విమర్శించారు. ఎన్నికల్లో మహాయుతి నేతలు పోటీ చేస్తున్నట్టు లేదని, కేవలం భాజపా నేతలే పోటీ చేస్తున్నట్లుందని అన్నారు. మహారాష్ట్రలో ఎంవీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని రమేశ్ చెన్నితాల తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమి పక్షాలు క్రమశిక్షణతో పోరాడతాయని చెప్పారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని పేర్కొన్నారు.
మహారాష్ట్ర ఎన్నికల నామినేషన్ గడువు ముగిసినప్పటికీ..అధికార మహాయుతి (భాజపా, శివసేన, ఎన్సీపీ) కూటమి ఇంకా నాలుగు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయలేదు. మరోవైపు శివసేన (యూబీటీ), కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ) నేతృత్వంలోని మహావికాస్ అఘాడీ (%వీఙా%) సైతం 11 స్థానాల్లో అధికారికంగా అభ్యర్థుల పేర్లను వెల్లడించలేదు. ఇప్పటివరకు భాజపా 152స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపగా.. అజిత్ పవార్ వర్గం నుంచి 52 మంది.. ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన 80 మంది పేర్లను అధికారికంగా ప్రకటించాయి. దీంతో అధికార పక్షానికి సంబంధించి మొత్తంగా 284 స్థానాల్లో అభ్యర్థులు ఖరారు కాగా.. మిగతా నాలుగు సీట్లపై సందిగ్ధత నెలకొంది.
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఒకే దశలో పోలింగ్ జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది.

## ‘మహాయుతి’ పనైపోయింది: మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్

ముంబయి: మహారాష్ట్రలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రమేశ్ చెన్నితాల కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఇక ‘మహాయుతి’ కూటమి పనైపోయిందని జోస్యం చెప్పారు. మహావికాస్ అఘాడీలోని అన్ని పార్టీలకు కాంగ్రెస్ సమాన గౌరవం ఇచ్చిందని..అందుకే అందులో ఎలాంటి అలకలు, కొట్లాటలు లేవని ఆయన అన్నారు. తిరుగుబాటుదారులందరూ నామినేషన్లు ఉపసంహరించుకునేలా చూడాలని తమ పార్టీ నాయకుడు నసీం ఖాన్‌ను సమాజ్‌వాదీ పార్టీతో మాట్లాడాల్సిందిగా కోరామని, నవంబర్ 4 నాటికి (రెబెల్స్ నామినేషన్ల) సమస్య పరిష్కారమవుతుందని తాము ఆశిస్తున్నామని తెలిపారు. అయితే ‘మహాయుతి’లో శివసేన, ఎన్సీపీలకు దక్కాల్సిన సీట్లను కూడా భాజపా లాగేసుకుందని విమర్శించారు. ఎన్నికల్లో మహాయుతి నేతలు పోటీ చేస్తున్నట్టు లేదని, కేవలం భాజపా నేతలే పోటీ చేస్తున్నట్లుందని అన్నారు. మహారాష్ట్రలో ఎంవీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని రమేశ్ చెన్నితాల తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమి పక్షాలు క్రమశిక్షణతో పోరాడతాయని చెప్పారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని పేర్కొన్నారు.మహారాష్ట్ర ఎన్నికల నామినేషన్ గడువు ముగిసినప్పటికీ..అధికార మహాయుతి (భాజపా, శివసేన, ఎన్సీపీ) కూటమి ఇంకా నాలుగు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయలేదు. మరోవైపు శివసేన (యూబీటీ), కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ) నేతృత్వంలోని మహావికాస్ అఘాడీ సైతం 11 స్థానాల్లో అధికారికంగా అభ్యర్థుల పేర్లను వెల్లడించలేదు. ఇప్పటివరకు భాజపా 152స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపగా.. అజిత్ పవార్ వర్గం నుంచి 52 మంది.. ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన 80 మంది పేర్లను అధికారికంగా ప్రకటించాయి. దీంతో అధికార పక్షానికి సంబంధించి మొత్తంగా 284 స్థానాల్లో అభ్యర్థులు ఖరారు కాగా.. మిగతా నాలుగు సీట్లపై సందిగ్ధత నెలకొంది.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఒకే దశలో పోలింగ్ జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది.



### ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

## డీఏ పెంపు ఉత్తర్వులు జారీ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: దీపావళి పండుగ సందర్భంగా ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 3.64 శాతం కరవు భత్యం (డీఏ) పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. డీఏ పెంపు 2022 జులై ఒకటో తేదీ నుంచి వర్తిస్తుందని తెలిపింది. నవంబరు జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నారు. 2022 జులై ఒకటి నుంచి 2024 అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నారు.2025 మార్చి 31వ తేదీ లోపు పదవీ విరమణ చేసే ఉద్యోగులకు డీఏ బకాయిలు 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10 శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తారు. 90 శాతం 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నారు. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేపడతారు. విశ్రాంత ఉద్యోగులకు డీఏ బకాయిలు 2025 జనవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ప్రభుత్వం తెలిపింది.

## గ్రూప్- 3 అభ్యర్థులకు కీలక అప్‌డేట్.. హాల్‌టికెట్లు ఎప్పట్నుంచంటే?




హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్-3 అభ్యర్థులకు కీలక అప్‌డేట్ వచ్చింది. నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (%ఒ+ూజ%) తాజాగా పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. రెండు సెషన్లలో ఈ పరీక్ష నిర్వహించనుండగా.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1బీ మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్ -2 నిర్వహించనున్నారు. అలాగే, నవంబర్ 18న పేపర్ 3 పరీక్షను ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు నిర్వహిస్తారు. నవంబర్ 10న హాల్ టికెట్లు అందుబాటులోకి రానున్నాయి.
గ్రూప్ 3 పరీక్ష మొదటి సెషన్‌కు ఉదయం 8.30గంటల నుంచి, రెండో సెషన్‌కు మధ్యాహ్నం 1.30గంటల లోపే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్‌లో 9.30గంటలకు, మధ్యాహ్నం సెషన్‌లో 2.30గంటలకు గేట్లు మూసివేస్తామని.. ఆ తర్వాత ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని తేల్చి చెప్పారు. సెలక్షన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను, క్వశ్చన్‌పేపర్లు జాగ్రత్త చేసుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. డూప్లికేట్ హాల్‌టికెట్లను తర్వాత జారీ చేయబోమని స్పష్టం చేసింది. తెలంగాణలో దాదాపు 1380కి పైగా గ్రూప్-3 పోస్టులకు 5.36 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

## తితిదే ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు.. పాలక మండలి సభ్యులు వీళ్లే!



అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పాలక మండలి నూతన ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు నియమితుల య్యారు. 24 మంది సభ్యులతో తితిదే పాలకమండలి ఏర్పాటు కానుంది. ఈ మేరకు తితిదే అధికారిక ప్రకటన విడుదల చేసింది.

తితిదే బోర్డు సభ్యులు వీరే..
జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట ఎమ్మెల్యే)
వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (కోవూరు ఎమ్మెల్యే)
ఎం.ఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే)
పనబాక లక్ష్మి (కేంద్ర మాజీ మంత్రి)
జాస్తి పూర్ణ సాంబశివరావు
నన్నూరి నర్సిరెడ్డి (తెలంగాణ)
శ్రీసదాశివరావు నన్నపనేని
కృష్ణమూర్తి ( తమిళనాడు)
కోటేశ్వరరావుజి
మల్లెల రాజశేఖర్ గౌడ్
జంగా కృష్ణమూర్తి
దర్శన్. ఆర్.ఎన్ (కర్ణాటక)
జస్టిస్ హెచ్‌ఎల్ దత్ (కర్ణాటక)
శాంతారామ్
పి.రామ్మూర్తి (తమిళనాడు)
జానకీ దేవి తమ్మిశెట్టి
బూంగునూరు మహేందర్ రెడ్డి (తెలంగాణ)
అనుగోలు రంగశ్రీ (తెలంగాణ)
బూరగాపు ఆనందసాయి (తెలంగాణ)
సుచిత్ర ఎల్ల (తెలంగాణ)
నరేశ్‌కుమార్ ( కర్ణాటక)
డా.అదిత్ దేశాయ్ (గుజరాత్)
శ్రీసౌరబ్ హెచ్ బోరా (మహారాష్ట్ర)%ఇ

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 31 2024

# కోరుట్లలో ముదురుతున్న కుక్కల బెడద

కరపత్రం ప్రతినిధి కోరుట్ల

**కోరుట్లలో వీధికుక్కల బెడద సమస్యగా మారుతోంది. వీధుల్లో కుక్కలు ఎక్కువగా తిరగాడుతుంటే పిల్లలు పెద్దలు ఆందోళన చెందుతున్నారు.**
**ఈ సం.హైద్రాబాద్ లో ముగ్గురు పిల్లలు కుక్కల బారినపడి మరణించారు.**

2024 జూన్ నెలలో మియాపూర్‌లో ఆరేళ్ల బాలుడు,ఏప్రిల్ లో జీడిమెట్లలో రెండున్నరేళ్ల బాలిక, 2024 ఫిబ్రవరిలో శంషాబాద్‌లో ఒక ఏడేళ్ల బాలుడు కుక్కల దాడిలో మరణించారు.
ఒక పసి బాలుడిని కుక్కలు కరిచి కరిచి చంపిన వీడియో ఒకటి గతంలో వైరల్ అయిన విషయం లోకం చూసింది.

**పిల్లలే కాకుండా పెద్దవారు కూడా కుక్కల దాడిలో గాయపడుతున్నారు.**

**మార్నింగ్ వాక్ కు వెళ్ళే పెద్దల వెంటపడి మరీ కుక్కలు కాటు వేస్తున్నాయి.**

**దీనికి కారణమేమిటని విచారణ చేస్తే విస్తు గొలిపే వాస్తవాలు వెలుగు చూసాయి.**

హైద్రాబాద్ లో కుక్కలకు మాంసం వేయడం ఒక కారణమని అధికారుల పరిశీలనలో విషయం వెలుగు చూసింది.ముఖ్యంగా మాంసం అమ్మే దుకాణాల వద్ద పనికిరాని వ్యర్థాలు పారవేయడం లేదా కుక్కలకు వేయడం వల్ల, హెూటల్లు రెస్టారెంట్ల యజమానులు పారవేసే మాంసాహార వ్యర్థాలు తినడం కుక్కలకు అలవాటయ్యింది అని అధికారుల రిపోర్ట్. కొందరు ఫ్లాట్ల యజమానులు గొప్పలకొరకు కుక్కలకు మాంసాహారం అలవాటు చేసారని, వీధుల్లో వేడుకలు నిర్వహించి మిగిలిన ఆహారం మాంసం వ్యర్థాలు పారవేయడం వల్ల కుక్కలు ఈ మాంసానికి అలవాటు పడ్డాయని.
మాంసం దొరకని రోజు ఆకలితో ఉండే మాంసానికి అలవాటు పడిన కుక్కలు వీధుల్లో ఎవరుపడితే వారిని పిచ్చి పిచ్చిగా తరమడం కాట్లు వేయడం జరుగుతున్నది.
పెద్దలు ఎలాగో ఒకలాగా తప్పించుకుంటారు కాని చిన్న పిల్లలు కుక్కల నుండి రక్షించుకోలేక చనిపోతున్నారు.
**ఈ రకమైన పరిస్థితి కోరుట్ల లో కూడా ఎదురయ్యే పరిస్థితి కనిపిస్తున్నది.**



మేకలను గొర్లను కోళ్లను ఎడ్లను బర్లను కోసి వాటి వ్యర్థాలను పారవేస్తే కుక్కలు ఆవురావురు మంటూ తింటున్నాయి.
మాంసానికి అలవాటు పడిన కుక్కలు ఉట్టి అన్నం కాయగూరల ఆహారానికి ఇష్టపడడం లేదు.
కోరుట్లలో పద్మపురి వాడలో,కటిక వాడలో, చికెన్ దుకాణాలున్న ప్రతి చోటా జనం భయం భయంగా తిరుగుతున్నారు. ముఖ్యంగా పిల్లలు వీధుల్లో ఆడుకోవడానికి భయపడుతున్నారు. మాంసానికి అలవాటుపడిన కుక్కలు చర్మ వ్యాధులకు గురయ్యి చూసే వాళ్లకు భయం గొల్పుతున్నాయి.
జాలితో కుక్కలకు అన్నం పెట్టే వాళ్ళు ఇప్పుడు కుక్కలకు చూస్తేనే భయపడుతున్నారు. ఇటువంటి కుక్కలు వెర్రి లేచి తిరుగుతున్నాయని ముత్యాల వాడ ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

**ఇది కేవలం ఏ ఒక్కరి సమస్యనో కాదు.ఇది అందరి సమస్య.**

**మున్సిపల్ అధికారులను సిబ్బందిని కారణంగా చూపలేము. సవాలక్ష పనుల పర్యవేక్షణతో మున్సిపల్ సిబ్బంది తలమునకలై ఉంటారు.**

**ఈ కుక్కల నుండి రక్షించే భాధ్యత మున్సిపల్ అధికారులది మాత్రమే అని నెపం వెయ్యలేము.**

పోలీసులైనా కుక్కల నుండి కాపాడాలని కోరడం కూడా సరైనది కాదు. కుక్కల కాపలా కాయడం పోలీసుల విధి కాదు.
నిరంతరం శాంతి భద్రతల రక్షణలో మునిగి ఉండే పోలీసులు కుక్కల నుండి ప్రజలను కాపాడాలని ఎదురు చూడడం కూడా సరైనది కాదు.

ఇది ప్రజల ఉమ్మడి భాధ్యత. సామాజిక కార్యకర్తలు,అన్ని పార్టీల నాయకులు ప్రజలు కలిసి ముందు ముందు ఈ కుక్కల బెడద పెరగకుండా తగిన జాగ్రత్తలు సూచించాలి.తగిన చర్యలు తీసుకోవాలి.

ఇది కేవలం మానవ సంరక్షణ అంశం మాత్రమే కాదు.జంతు సంరక్షణ అనే అంశం అని కూడా గుర్తుంచుకోవాలి.

ఇటువంటి వీధికుక్కల కాట్లతో రేబిస్ వ్యాధి వచ్చే అవకాశాలుంటాయి. ఈ కుక్కల బెడద ఉపద్రవంగా మారక ముందే రోగాల పాలైన, అస్వస్థత పాలైన కుక్కలను గుర్తించి తగిన ట్రీట్ మెంట్ చేయించాలి.

**కోరుట్ల మున్సిపల్ అధికారులు అప్రమత్తం కావాలని జనం కోరుకుంటున్నారు.**

యానిమల్ బర్త్ కంట్రోల్-కమ్-యాంటీ రేబీస్ (ABC-AR) ప్రోగ్రామ్‌తో పాటు, కుక్కకాటుకు వ్యతిరేకంగా భద్రత , నివారణ చర్యల గురించి పౌర సంఘం ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాలి.
నాన్-వెజ్ దుకాణాలు, హెూటళ్లు , రెస్టారెంట్ల యజమానులకు పశువులను కోళ్లను వధించే వారికి అవగాహన కల్పించాలని ప్రజలు ఆశిస్తున్నారు.
కోరుట్ల మున్సిపల్ అధికారులు అన్ని వార్డుల్లో అందరితో సమావేశాలు ఏర్పాటు చేసి, కుక్కల బెడద ముదరక ముందే జాగ్రత్త చర్యలు చేపట్టాలి.

## కొండపోచమ్మ సాగర్ కాలువ రిచ్ టు నిర్మణాన్ని రద్దు చేయాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేత.



**కరపత్రం దినపత్రిక నర్సాపూర్ మెదక్**
కొండపోచమ్మ సాగర్ కాలువ రిచ్ 2 నిర్మాణాన్ని రద్దు చేయాలని కొత్తగా వచ్చిన మెదక్ జిల్లానర్సాపూర్ రెవెన్యూ అధికారి శ్రీ మహిపాల్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లోక్సత్తా నర్సాపూర్ అధ్యక్షుడు మిర్యాల చంద్రశేఖర్ నర్సాపూర్, శివంపేట్ మండలాల రైతులు నరసింహ రెడ్డి, మహేష్ గౌడ్, నారాయణ, రామకిషన్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, రాజమౌళి మరియు అంజా గౌడ్ పాల్గొన్నారు.

## నవంబర్ 6 లోగా ఉచితంగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోండి..



- యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి..

**కరపత్రం ప్రతినిధి,వీణవంక, అక్టోబర్ 30.**
కరీంనగర్,నిజామాబాద్, మెదక్,అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎలక్షన్ కోసం ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభమై నవంబర్ 6 తేదీన ముగుస్తుంది. కావున 2021 సంవత్సరం ముందు డిగ్రీ పాసైన వారు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్ కి అర్హులు అయినా వారు ఆన్లైన్లో యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో ఉచితంగా అప్లై చేయబడును. కావున గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోసం ఓటర్ నమోదు చేసుకునే గ్రాడ్యుయేటర్స్ మీ యొక్క వివరాలను మీ పాస్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్, ఓటర్ ఐడి జిరాక్స్, మరియు డిగ్రీ పాసైన సర్టిఫికెట్ జిరాక్స్ తీసుకువచ్చినట్లైతే మీకు ఉచితంగా ఆన్లైన్లో అప్లై చేస్తాం. అప్లై చేసిన అభ్యర్థులకి గ్రాడ్యుయేట్ ఎలక్షన్ ఓటర్ జాబితా డిసెంబర్ 30 తేదీన వస్తుంది. కావున 2021 సంవత్సరం ముందు డిగ్రీ పూర్తి చేసి అయినా అభ్యర్థులందరూ అప్లై చేసుకోండి. నిరుద్యోగులకి ఉపాధి కల్పించి ప్రజా సమస్యలను తీర్చి అందరికీ అందుబాటులో ఉండే మంచి నాయకత్వ లక్షణాలున్న వ్యక్తిని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా మీ అమూల్యమైన ఓటు వేసి ఎన్నుకోవాలన్నారు.

## కుల గణన పై ఎన్యూమరేటర్లకు అవగాహన..

- మండల స్పెషల్ ఆఫీసర్ డి ఆర్ డి ఓ అడిషనల్ పిడి అనిత..

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 30.**
వీణవంక మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో కుల గణన పై బుధవారం ఎన్యుమరేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ డి ఆర్ డి ఓ అడిషనల్ పీడీ అనిత హాజరుకాగా, కులగణన స్పెషల్ ట్రైని టీచర్ బాలాజీ వివరిస్తూ... ప్రతి న్యూమరేటర్ నవంబర్ 1,2,3 తేదీలలో హౌస్ మ్యాపింగ్ చేసుకోవాలని, స్టిక్కరింగ్ వేయాలని, నవంబర్ 6 నుండి 18 వరకు 13 రోజులు సూచించిన బుక్ లెట్ సహాయంతో ప్రతి



కుటుంబంలోని వ్యక్తిగత వివరాలను సేకరించాలని, ప్రతి ఒక్క న్యూమరేటర్ రోజుకు 15 హౌసెస్ చొప్పున 150 హౌసెస్ సర్వే చేయాలని, ఈ సర్వేలో కుటుంబంలోని వ్యక్తుల ఖచ్చితమైన వివరాలు సేకరించాలన్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ.. వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలలో కుల గణన సర్వేపై నోడల్ ఆఫీసర్, సూపర్వైజర్లు, న్యూమరేటర్లు ఉంటారని, కుల గణన సర్వేలో ఐకెపి సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది ని, గ్రామపంచాయతీ కార్యదర్శులను తీసుకోవడం జరిగిందని, కుల గణన సర్వే లో పూర్తి బాధ్యత న్యూమరేటల్లదే,కాబట్టి కోడింగ్ జాగ్రత్తగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఐకెపి సిబ్బంది , గ్రామాల కార్యదర్శులు,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు,

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, గౌతమ్.



**కరపత్రం దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.**
దీపావళి పండుగను పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ గౌతమ్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి అజ్ఞానపు చీకట్లను తొలగించి విజ్ఞానాన్ని వెలిగించాలని, అందరి జీవితాలలో క్రొత్త ఉత్తేజాన్ని నింపాలని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ టపాసులను కాల్చుకోవాలని ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ గౌతమ్ జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మిషన్ లో చేయి ఇరుక్కొని గాయాలు..



**కరపత్రం శంకరపట్నం అక్టోబర్ 30**
ఓ యంత్రంలో చేతులు ఇరుక్కొని ఇద్దరికీ గాయాలైన ఘటన కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన వరి గడ్డి కట్టలు కట్టే మిషన్ తో ముప్పారపు మనోజ్ వరి కట్టలను కట్టలు చేస్తుండగా వరి కట్టలు చేసే దారం తెగిపోవడంతో మనోజ్ మిషన్ కున్న దారం సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు కుడి చేయి, యంత్రంలో ఇరుక్కుని దెబ్బతినగా స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించడగా ఈఎంటి సతీష్ రెడ్డి పైలెట్ ఖాజా ఖలీల్ ఉల్లా ఘటన స్థలానికి చేరుకొని మనోజ్ కు ప్రథమ శిక్షణ అందించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## మత్స్యకారులు ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి యోజన పథకాన్ని వినియోగించుకోవాలి..

జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు అభిలాష్ గౌడ్...



**కరపత్రం శంకరపట్నం అక్టోబర్ 30**
మత్స్యకారులు ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి యోజన పథకాన్ని వినియోగించుకోవాలని జాతీయ బిసి సంఘం మండలాధ్యక్షుడు బొంగొని అభిలాష్ గౌడ్ సూచించారు. బుధవారం అభిలాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి యోజన పథకం ద్వారా మధ్య కారావృత్తిలో ఉన్న వారందరికో లోన్స్, రుణ సౌకర్యం, ఉన్నత చదువులు చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలను కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందని, ఈ స్కీం పథకం సి ఎస్ సి సెంటర్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మత్స్య కారులు, వృత్తిలో ఉన్న కార్మికులు సద్వినియోగం చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## కారు అంబులెన్స్ డి ముగ్గురికి గాయాలు...



**కరపత్రం శంకరపట్నం అక్టోబర్ 30**
ప్రైవేటు ఆంబులెన్స్ కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలు అయిన ఘటన కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం, మానకొండూరు మండలం శంషాబాద్ బస్టాండ్ జాతీయ రహదారి పైన బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు ,108 వాహన సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ మండలం, శంషాబాద్ బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై ప్రైవేట్ అంబులెన్స్, కారు ఎదురెదురుగా కారులో ప్రయాణిస్తున్న గోదావరిఖనికి చెందిన మెరుగు శ్రీకాంత్, అతని స్నేహితుడు బోలగం చందన్ కు గాయాలు కాగా 108 వాహనానికి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు 108 వాహన సిబ్బంది గూడూరి సతీష్ రెడ్డి, పైలెట్ ఖాజా ఖలీల్ ఉల్లా, తెలిపారు.

# హిందీలో మరో ఛాన్స్ కొట్టేసిన రష్మిక

దక్షిణాదితోపాటు ఉత్తరాదిలోనూ వరుస చిత్రాలు చేస్తూ కెరీర్‌లో దూసుకెళ్తున్నారు నటి రష్మిక గతేడాది 'యానిమల్'తో విజయాన్ని అందుకున్న ఆమె ప్రస్తుతం చేతినిండా చిత్రాలతో వరుస షూటింగ్స్‌తో గ్యాప్ లేకుండా గడుపుతున్నారు. తాజాగా బాలీవుడ్‌లో మరో ప్రాజెక్ట్ ఓకే చేశారు. 'స్త్రీ', 'బేడియా', 'ముంజ్య' క్రియేటర్స్ దీనిని తెరకెక్కించనున్నారు. విభిన్న కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రానికి 'థమా' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక తాజాగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ యూనివర్స్ ఒక ప్రేమ కథ కోరుకుంటుంది. దురదృష్టవశాత్తూ అది చాలా ఉద్వేగంతో కూడుకున్నదని టీమ్ పేర్కొంది. ఆయుష్మాన్ ఖురానా, నవాజుద్దీన్ సిద్ధిఖీ, పరేశ్ రావల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ముంజ్య' దర్శకుడు ఆదిత్య సర్పోత్థార్ దీనికి దర్శకత్వం వహించనున్నారు.



# కెన్యాలో ప్రిపరేషన్ వర్క్‌లో రాజమౌళి

ప్రముఖ దర్శకుడు రాజమౌళి ప్రస్తుతం కెన్యాలో ఉన్నారు. ఇందులోభాగంగా మంగళవారం అంబోసెలి నేషనల్ పార్క్‌లో తీసిన ఓ ఫొటోని షేర్ చేసిన ఆయన తాజాగా ఇన్‌స్టా వేదికగా మరో పోస్ట్ పెట్టారు. అడవికి రారాజుగా పిలిచే సింహం ఫొటోని షేర్ చేశారు. 'క్రిస్ ఫాలోస్ తీసిన సెరెంగేటి (టాంజానియాలోని ఒక ప్రాంతం) రాజు ఫొటో ఇది. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. తన తదుపరి సినిమా లొకేషన్స్ సెర్చ్‌లో భాగంగానే జక్కన్న అక్కడికి వెళ్లారని పలువురు భావిస్తున్నారు. దీంతో ఎంబి 29పై సినీప్రియుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. 'బాక్సాఫీస్ రికార్డులు తిరగరాయడం పక్కా', 'షూటింగ్ అప్‌డేట్‌లు కూడా ఇవ్వగలరు', 'మేము కూడా మీతోనే వచ్చేస్తాం సర్' అని కామెంట్స్ పెడుతున్నారు. ఇక మూవీ విషయానికి వస్తే.. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. విజయేంద్రప్రసాద్ కథ అందించారు. భారీ డ్జెట్‌తో యాక్షన్ అడ్వెంచర్ మూవీగా ఇది సిద్ధం కానుంది. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జనవరి నుంచి ఈ సినిమా షూట్ మొదలుకానుందని ఇప్పటికే చిత్ర రచయిత ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం లొకేషన్స్ వేటలో పడినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కెన్యాలో పర్యటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో మహేశ్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం ఆయన ఇప్పటికే సన్నద్ధమయ్యారు. ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తూనే ఉన్నారు. దీనికి 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది.




# నయనతారపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ

అగ్ర కథానాయిక నయనతార జీవితంపై డాక్యుమెంటరీ ఫిల్మ్ సిద్ధమైంది. ఆమె వృత్తి, వ్యక్తిగత జీవితంపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దీనిని రూపొందించింది. ఇప్పటికే విడుదలైన ప్రోమో సినీప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈనేపథ్యంలో తాజాగా ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన పలు విశేషాలను ఓటీటీ సంస్థ ప్రకటించింది. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. నవంబర్ 18 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. అనుకోకుండా సినిమాల్లోకి అడుగుపెట్టారు నయనతార. కాలేజీ రోజుల్లో ఆమె పార్ట్‌టైమ్ మోడల్‌గా వర్క్ చేశారు. ఓ సందర్భంలో ఆమెను చూసిన దర్శకుడు సత్యన్ అంతికాడ్.. 'మనస్సిక్కరే'లో నటిగా అవకాశం ఇచ్చారు. తొలుత దానిని తిరస్కరించిన ఆమె చివరకు ఓకే చెప్పారు. 2003లో పరిశ్రమలోకి వచ్చిన నయన్.. మలయాళం, తమిళం, తెలుగులో వరుస చిత్రాల్లో యాక్ట్ చేశారు. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. కెరీర్ పరంగా ఎన్నో అవమానాలు, ఎత్తుపల్లాలు చూశారు. 'నేను రౌడినే' సమయంలో దర్శకుడు విఘ్నేశ్ శివన్‌తో పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి వీరి మధ్య ప్రేమ మొదలైంది. కొన్నేళ్లపాటు ప్రేమించుకున్న నయన్ - విఘ్నేశ్ పెద్దల అంగీకారంతో 2022లో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. నయనతార చిన్నప్పటినుంచి పెళ్లివరకూ సాగే ప్రయాణాన్ని ఈ డాక్యుమెంటరీలో చూపించనున్నారు. పెళ్లి వేడుక డిజిటల్ రైట్స్ కోసం నెట్‌ఫ్లిక్స్ రూ.25 కోట్లు చెల్లించినట్లు సమాచారం. రెండేళ్ల క్రితం దీని ప్రోమో విడుదల చేశారు. నయన గొప్ప నటి మాత్రమే కాదని.. మంచి మనసున్న వ్యక్తి అందులో విఘ్నేశ్ తెలిపారు.



# లక్కీ భాస్కర్ ఓ మంచి సందేశాత్మక చిత్రం

## నిర్మాత నాగవంశీ వెల్లడి




దుల్కర్ సల్మాన్, మీనాక్షి చౌదరి జంటగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీ భాస్కర్' సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మించారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈనేపథ్యంలో నాగవంశీ సినిమా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందని తాము విశ్వసిస్తున్నామన్నారు. కొన్ని సినిమాలు తెరకెక్కించిన తర్వాత ఆనందకరమైన ఫీలింగ్ వస్తుంది. అలాంటి ఓ సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత బాగా తీశామనే ఫీలింగ్ వచ్చింది. అందుకే దీనిపై గట్టి నమ్మకంతో ఉన్నాం. ఈరోజు ప్రీమియర్ వేస్తున్నాం. దర్శకుడు వెంకీ అట్లూరితో మాకు మంచి అనుబంధం ఉంది. ఒక దర్శకుడితో రిలేషన్ సెట్ అయితే హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తాం కదా. అదేవిధంగా వెంకీతో నాకు మంచి ఫ్రెండ్‌షిప్ ఉంది. హిట్ లేదా ఎ÷-లాప్ ఏదైనా మా జర్నీ అలాగే కంటిన్యూ అవుతుంది. థ్రిల్లర్ జానర్‌లో ఉండే ఫ్యామిలీ సినిమా ఇది. బ్యాంకింగ్ సెక్టార్‌లో ఉండే లోపాలు వాడుకొని హీరో ఎదిగే క్రమాన్ని దీనిలో చూపించాం. 1980-90లో ముంబయి ఎలా ఉంది? అప్పటి రోజుల్లో బ్యాంక్స్ ఎలా వర్క్ చేశాయి? స్టాక్ మార్కెట్ ఎలా ఉంది? ఇలాంటి విషయాలతో కొత్త ప్రపంచాన్ని సృష్టించాం. సినిమా మొదలైన 15 నిమిషాల్లోనే ప్రేక్షకులు భాస్కర్‌తో కనెక్ట్ అవుతారు. అతడు గెలవాలని కోరుకుంటారు. ఆ విషయంలో నేను గ్యారెంటీ ఇవ్వగలను. డబ్బు సంపాదించాలనిపించినప్పుడు మనిషి ఎంత దూరమైనా వెళ్తాడు అనేది ఈ సినిమా. కంటెంట్‌ను బాగా నమ్మాం. విభిన్నమైన కంటెంట్‌కు కమర్షియల్ హంగులు జోడించాం. ఈ మధ్యకాలంలో ఇలాంటి సినిమా చూడలేదు. ప్రేక్షకులకు ఎక్కడా బోర్ కొట్టదు. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఒక ఫీల్‌తో వస్తారని నాగవంశీ చెప్పారు. థియేటర్ల సమస్య గురించి మాట్లాడుతూ.. ఈ పండుగకు చాలా సినిమాలు విడుదలవుతున్నాయి. దానివల్ల మల్టీప్లెక్సులు దొరకడం కష్టంగా ఉంది. అన్నిచోట్లా ఇదే పరిస్థితి ఉంది. పరిస్థితులకు అనుగుణంగా సెట్ చేసుకొని ముందుకుసాగాలని అన్నారు. కిరణ్ అబ్బవరం 'క', 'అమరన్' కూడా విజయం అందుకోవాలని కోరుకున్నారు. తమ బ్యానర్‌లో బాలకృష్ణ హీరోగా చేయనున్న సినిమా అప్‌డేట్ గురించి మాట్లాడారు. దీపావళికి అప్‌డేట్ ఇద్దామనుకున్నాం. కాకపోతే సీజీ వర్క్ వల్ల కాస్త లేటు అవుతుంది. పండక్కి అప్‌డేట్ ఇవ్వలేకపోతున్నాం అని నాగవంశీ తెలిపారు.

# ఎన్టీఆర్ ఫ్యామిలీ నుంచి మరో ఎన్టీఆర్ తెరకు పరిచయం చేస్తున్న వైవిఎస్ చౌదరి

సీతారామరాజు, లాహిరి లాహిరి లాహిరిలో, సీతయ్య లాంటి సినిమాలతో డైరెక్టర్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న వైవీఎస్ చౌదరి ఇప్పటికే పలువురు యాక్టర్లను ఇండస్ట్రీకి పరిచయం చేసాడు. తాజాగా సీనియర్ ఎన్టీఆర్ కుటుంబం నుంచి మరో కొత్త నటుడిని అందరికీ పరిచయం చేస్తున్నాడు. దివంగత సీనియర్ ఎన్టీఆర్ కుమారుడు నందమూరి హరికృష్ణ మనవడు (జానకిరామ్ కుమారుడు) నందమూరి తారకరామారావు ఫస్ట్ దర్శన్ వీడియోను వైవీఎస్ చౌదరి షేర్ చేశాడు. ప్రొడక్షన్ నంబర్ 1గా రాబోతున్న ఈ చిత్రాన్ని వైవీఎస్ చౌదరి సతీమణి యలమంచిలి గీత నిర్మిస్తుండటం విశేషం. నందమూరి తారకరామారావు హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్టు ఫస్ట్ దర్శన్ వీడియో చెప్పకనే చెబుతోంది. నటుడిగా అందరినీ ఇంప్రెస్ చేసేందుకు యాక్టింగ్, ఫైట్స్‌లో శిక్షణ తీసుకోవడంతోపాటు మేకోవర్ కూడా మార్చుకున్నట్టు తాజా లుక్స్‌తో




తెలిసిపోతుంది. ఈ చిత్రానికి లెజెండరీ డైరెక్టర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా.. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు సమకూరుస్తున్నారు. చంద్రబోస్ పాటలు అందిస్తున్నాడు. నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది. తాజాగా వైవిఎస్ చౌదరి ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి ఎన్టీఆర్‌ను పరిచయం చేశారు. దీంతో ఈ అప్‌కమింగ్ హీరోకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అతని ఎంట్రీని స్వాగతిస్తూ .. జూనియర్ ఎన్టీఆర్ ఆల్ ది బెస్ట్ చెబుతూ పోస్ట్ చేశారు. 'రామ్ సినీ ప్రపంచంలోకి నీ మొదటి అడుగుకు అభినందనలు. సినిమా ప్రపంచం నిన్ను ఆదరించడానికి ఎదురుచూస్తోంది. నువ్వు చేసే ప్రతి ప్రాజెక్ట్ విజయం సాధించాలని కోరుకుంటున్నా. ముత్తాత ఎన్టీఆర్, తాత హరికృష్ణ, నాన్న జానకిరామ్‌ల ప్రేమ, ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉంటాయి. నువ్వు ఉన్నత శిఖరాలకు చేరుకుంటావనే నమ్మకం ఉంది. నీ భవిష్యత్తు దేదీప్యమానంగా ఉండాలి మై బాయ్' అంటూ జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. 'డియర్ రామ్.. నీకు శుభాకాంక్షలు. నువ్వు నీ తొలి సినిమాతోనే అందరూ గర్వపడేలా చేస్తావనే నమ్మకం ఉందని కల్యాణ్ రామ్ తెలిపారు. ఇక వాగ్దానం, ప్రతిజ్ఞ, ప్యాషన్.. సీనియర్ ఎన్టీఆర్ ఆశీస్సులతో నందమూరి తారక రామారావు ఇండియన్ సినిమాలోకి పవర్‌ఫుల్ ఎంట్రీ ఇస్తున్నారని వైవీఎస్ చౌదరి తెలిపారు.

# మాస్ జాతర అంటున్న రవితేజ.. సమ్మర్ లో రిలీజ్ కి సిద్ధం..

టాలీవుడ్ ప్రముఖ స్టార్ హీరో మాస్ మహారజా రవితేజ నూతన డైరెక్టర్ భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాలో రవితేజకి జోడీగా యంగ్ బ్యూటీఫుల్ హీరోయిన్ శ్రీలీల నటిస్తోంది. తెలుగు ప్రముఖ సినీ నిర్మాత సూర్యదేవర నాగవంశీ సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నిర్మిస్తుండగా ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. అయితే దీపావళి పండుగ సదర్భంగా చిత్ర యూనిట్ ఈ సినిమా టైటిల్ ని చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఇందులో భాగంగా "మాస్ జాతర : మనదే ఇదంతా" అనే టైటిల్ ని ఖరారు చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. అంతేగాకుండా మాస్ జాతర పోస్టర్ ని కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రవితేజ గంట కొడుతూ మంటల్లో తగలబడుతున్న జాయింట్ వీల్ ముందు నుంచి నడుస్తూ కనిపించాడు. అలాగే చిత్ర యూనిట్ ఆడియన్స్ కి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మాస్ జాతర సినిమా వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా మే 9వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు.